**యేసుక్రీస్తు అందరికీ ప్రభువు** అపొ॥కా॥

*CHRISTAVANAADU Telugu Fortnightly*
*Circulated in Andhra Pradesh*


*17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION,*
*BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

*RNI APTEL /2006/17980*
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 16 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 ఏప్రిల్ 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-




ప్రియమైన దేవుని వారలారా!

ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసు క్రీస్తును సంపూర్ణంగా తెలియజేయు గ్రంథమే బైబిలు. అందున్నదాన్నిబట్టి జీవానికి అధిపతి యేసుక్రీస్తేయని మనం సుళువుగా గ్రహించగలం. జీవమనగా.. జీవింపజేసేదని అనగా సమస్త సృష్టిని జీవింపజేసేదని బైబిలు స్పష్టీకరిస్తుంది. జీవంలేని ఏ ప్రాణియైన మృత్యువుకు లోనైనట్లేనని మనకు తెలుసు. లోకంలో పేరెన్నికగన్న వారి చరిత్రను అధ్యయనం చేసినా, పరిశీలించినా ఒక్కవ్యక్తి తప్ప, ఎవ్వరూ మృత్యువుకులోనైన తర్వాత జీవించినట్లు (బ్రతికినట్లు) కనబడదు. అలా మరణాన్ని జయించి లేచిన వారిగా, మృత్యువు తరువాత బ్రతికి అనేకులకు అగుపడినట్లు మన ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కన్పడతారు. అందును బట్టి దేవునికి స్తోత్రములు. బైబిలు యేసును గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథము మరెవ్వరిని గూర్చి సాక్ష్యమివ్వక పోవుట ఒకింత ఆశ్చర్యమే. బైబిలు కంటే ముందు... మరణాన్ని జయించిలేచినట్లు ఒక వ్యక్తిని గూర్చి వ్రాసినట్లు మనకు కానరాదు. అటువంటి గొప్ప ఆశ్చర్యకరమైన ఆలోచన ఎవ్వరికిని కలుగకపోవుటయు ఆలోచించ వలసిందే! ఎందుకంటే మానవులందరును మరణిస్తారని అందరకును తెలుసు, మరికలేవరనియు తెలుసు. అందును బట్టి ఒక మనిషి మరణాన్ని జయించి లేస్తాడని లేక లేచాడని మనిషి వ్రాసుండకపోవచ్చు. మానవజ్ఞానం చూసినది లేక పరిశోధనలో నిజమని నిరూపించబడిన వాటిని గూర్చే వ్రాయగలదు సుమా!

మరణాన్ని జయించి లేచుటనునది మానవ ఊహల్లోనికి కూడా వచ్చుటకు అవకాశం వుండదని సాధార ణంగా చెప్పవచ్చును. ఎందుకంటే మనిషి బ్రతికి ఉన్నప్పుడు, చావుకి లోనవుతున్న ప్పుడును వైద్యంతోగాని, మరేవిధంగానైననూ జీవించుటకే ప్రయత్నిస్తాడు. చనిపోయిన తరువాత మిగతా కార్యక్రమాలు ముగించుట కొరకే మిగిలిన వారు ఆలోచిస్తారు, ముగిస్తారు. చనిపోయినవారు మరలా బ్రతికి లేస్తారని, జీవిస్తారని నిరీక్షించరు. లోకంలో అనాదిగా ఇలాగే జరుగుతుంది. సుమారు 2000 సం॥ క్రితం మానవుల ఊహకు కూడా అందని ఆలోచించని సంగతి జరిగి వ్రాయబడింది బైబిల్లో. అదే మన ప్రభువైన యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి, మూడవ దినమున లేపబడి (దేవునిచే) ఎందరికో కనబడిన ఆశ్చర్యకర సంఘటన. చరిత్రలో ఆశ్చర్యకరమైన అతి గొప్ప సంఘటనని ఆనాటి చరిత్రకారులు వ్రాసినదాన్ని బట్టియు తెలుస్తుందని నేటి పరిశోధకులు, బైబిలు పండితుల అభిప్రాయం. ఈ విషయంపై వచ్చిన తర్జనభర్జనలు ఎన్నని చెప్పగలం. ఇదొక వివాదాస్పదంగా ఈనాటి లోకజ్ఞానులనుకునే వారి మధ్య అనేక చర్చలకు దారి తీస్తుందని అప్పుడప్పుడు మనం వింటుంటాం. కాని ఈ విషయం క్రీస్తును సమాధి చేయు

2లో...

## అంతర్జాతీయ రైతు సదస్సుకు హాజరుకానున్న ముఖ్యమంత్రి



**'రైతే నా సర్వస్వం. రైతే నా స్ఫూర్తి. ఆంధ్రప్రదేశ్ రైతులు సాధించిన పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగే సదస్సులో చాటిచెబుతా'నని ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. అమెరికాలోని సెంట్‌లూయిస్‌లో మే 8,9 తేదీలలో జరుగనున్న 'ప్రపంచ వ్యవసాయ కాంగ్రెస్-2007' సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు.**

**ఈ సందర్భంగా ఆయన సచివాలయంలో అధికారులతో సమీక్షించారు.**

అంతర్జాతీయ సదస్సులో పాల్గొని దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న రైతుల గొప్పతనం ప్రపంచంలోని నలుదిశలా వ్యాపించేలా కృషిచేస్తానని డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పారు.

వ్యవసాయరంగానికి సంబంధించి ప్రపంచదేశాలలో అనుసరిస్తున్న నూతన సాంకే తిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేసి, అక్కడ విధానాలను రాష్ట్రంలో రైతుల ప్రయో జనాలకు వినియోగించనున్న ట్లు ముఖ్యమంత్రి వెల్ల డించారు. రాష్ట్రానికి చెందిన రైతులు దేశంలోనే కాకుండా ప్రపంచస్థాయిలోనే నెంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమించుకునేలా కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పా రు.

పంటపొలాలకు ఖచ్చితంగా సాగు నీరందించి, నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడం తో పాటు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లో రైతులకు సహాయపడ నున్నట్లు తెలిపారు. బయో టెక్నాలజీ రంగంలో విదేశాలలో జరుగు తున్న పురోగతిని అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మనదేశంలో పత్తి

2లో...

## నగరాభివృద్ధికి రెండువేల కోట్లు : టిఎస్సార్



**క్రైస్తవనాడు ప్రతినిది, విశాఖపట్నం:** మురికివాడల నిర్మూలన తో పాటు గ్రేటర్ విశాఖలో అభి వృద్ధి పనులు చేపట్టడానికి 2వేల కోట్ల రూపాయలు వ్యయపరచనున్నట్లు కేంద్ర మంత్రి టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ పరిధిలో 76వేల ఇళ్ల నిర్మాణం చేపట్ట నున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో 501 మురికి వాడలున్నట్లు గుర్తించామని, వీటి అభివృద్ధికి రూ.1486 కోట్లు ఖర్చవుతాయని అంచనా లు రూపొందించామని ఆయన అన్నారు. ఇప్పటికే నగరానికి 15వేల ఇళ్లు మంజూరయ్యాయని, ఈ యేడు 30వేలు, 2008లో మిగిలిన ఇళ్లను నిర్మించనున్నట్లు ఆయన తెలి పారు. ఈ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే మొత్తం స్థలంలో 75 శాతం అందు బాటులో ఉందని, మిగిలినది కూడా సేకరిస్తామని వీటికి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు నిధులు సమకూరుస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖరరెడ్డి జెఎన్ఎన్‌యు ఆర్ఎం నిధులు రూ.1250 కోట్లు మంజూరుకు ప్రతిపాదించారని, అర్బన్ డవలప్ మెంట్ విభాగంలో పెండింగ్‌లో వున్న

2లో...

## మునగనున్న విదేశీ బ్యాంకులు!



**క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ :** భూదందాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నేతల అక్రమాలు చూసి ఇక్కడి ప్రజలే కాదు, విదేశాల వారు కూడా గుండెలు బాదుకునే పరిస్థితులు వస్తున్నాయి. నాదర్‌గుల్‌లో ప్రభుత్వ భూములు తాకట్టుపెట్టి విదేశీ బ్యాంకుల నుండి 800 కోట్ల రూపాయలు రుణం పుట్టించారంటే కాంగ్రెస్ నేతలు అవినీతి, అక్రమాలలో ఎంత ఘనాపాటిలుగా మారారో తెలిసిపో తుంది. భూములనే కాకుండా ఏకంగా ఒక ఊరినే తాకట్టుపెట్టారు. వీరు రాష్ట్రాన్నే కాదు... విదేశీ బ్యాంకులను ముంచుతున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రమంతటా కాంగ్రెస్ నేతల భూదందాలు సాగుతున్నాయి. వాటిని చూస్తూ వదిలిపెట్టవద్దు. పార్టీ శ్రేణులు కదిలి పోరాడాలి. ప్రజలను చైతన్యవంతం చేయాలి అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శాసన మండలిలో స్థానిక సంస్థల కోటా సీట్లకు జరిగిన ఎన్నికలలో బహిరంగ ఓటింగ్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్‌మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులను పదేళ్ల పాటు ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధం విధించాలని ఎన్నికల కమిషనర్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.


**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం** - కీర్తన

*(మొదటి పేజీ తరువాయి...)*

దినాల్లోనే వివాదానికి దారి తీసిందని బైబిలే స్వసాక్ష్య మిచ్చు కుంది. యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచారని అటు వంటి వివాదాలకు ఆనాడే జవాబు చెప్పిందే బైబిలు. చరిత్రలో ఆధారాలు సంపూర్ణంగా కలిగిన గ్రంథమే బైబిలని తెలియని దెవ్వరికి? అందునుబట్టి మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసు క్రీస్తును జీవాన్ని తన ఆధీనంలో ఉంచుకొన్న "జీవాధిపతి"అనుట క్రైస్తవులకెంతో ఊరటనిస్తుందనుట అతిశయోక్తి కాదు సుమా! ఆయన శరీరధారిగా ఉన్నరోజుల్లోనే పలికిన మాటగా బైబిలునందు వ్రాయబడియున్న లేఖనం ఒకసారి చూద్దాం.

**✶ నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణమును పెట్టుచున్నాము. ఇందువలననే నా తండ్రి (దేవుడు) నన్ను ప్రేమించుచున్నాడు.**

పై వాక్యము ప్రభువైన యేసు క్రీస్తునందు నెరవేరినట్లు మనకు తెలుసు. ఆ విధంగా తన జీవంపై తనకున్న పూర్తి అధికారాన్ని




లోకానికి కనబర్చిన యేసుక్రీస్తును జీవాధిపతిగా అనేకులకు ప్రకటించుట క్రైస్తవులకున్న ఒకే ఒక పని. ఆ పనిని తమ బ్రతుకు కాలంలో నెరవేర్చని వారెవ్వరైనా సరే క్రైస్తవుల నబడరని గుర్తెరగాలి.

యేసుక్రీస్తు తన ప్రాణమే గాక లాజరు అను తన స్నేహితుని ఇతరులను కూడా మరణం నుండి లేపినట్లు బైబిలునందు చూస్తాం. అందును బట్టియైనను యేసును జీవాధిపతి అని గ్రహించుట అవశ్యం.

**✶ యేసుక్రీస్తు లాజరును సమాధిలోనుండి పిలిచి మృతులలోనుండి అతని లేపినప్పుడు ఆయనతో కూడా ఉండిన జనులు సాక్ష్యమిచ్చిరి.**

ప్రజల సాక్ష్యం కలిగిన అద్భుత వ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తని అదే కాక మరెన్నో లేఖనాలు సాక్ష్యమిస్తుండగా ఆయనను జీవాధిపతి అనుటకు, ప్రకటించుటకు మనకివ్వబడిన బ్రతుకుకాలాన్ని సద్వినియోగం చేసుకుందాం! ఆనాటి దినాల్లో అపోస్తలుల ప్రకటన సారాంశం కూడా మనల్ని బలపరుస్తూ యుగాంతం వరకు నడిపిస్తుంది. అదేమిటో చూడండి....

**✶ మీరు (యేసుని ఒప్పనివారు) జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను. అందుకు మేము సాక్షులము.**

ప్రియులారా! లేఖనాలయందు మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి సంపూర్ణంగా వ్రాయబడి ఉందని మనకు తెలుసు. మనలో అనేకులు లేఖనాలను ఎంతవరకు చదువుచున్నారు? చదివితే సరిపోతుందా? ఎట్టి పరిస్థితులలోను చాలదు సుమా! దేవుని మనస్సుంది బైబిల్లో. అది తెలియాలంటే ఆయన మనసెరిగి మనం బైబిలు చదవాలి. అపుడే మనం "గ్రహించగలం" లేఖనాలను మనికిష్ట ప్రకారం అర్థం చేసు కోరాదు.

ప్రతి అక్షరం జాగ్రత్తగా గమనించి చదివి గ్రహించాలి. లేకపోతే అర్థాలే మారిపోతాయని బహు జాగ్రత్తగా లేఖనాలను పరిశోధించాలి.

దేవుని మనస్సును దేవుని ఉద్దేశాలతోనే సరిపోల్చాలి. మన ఉద్దేశాలను జొప్పించి కథలు చెప్తూ బోధించు వారెవరైనా ఏదో ఒకనాడు భంగపడవలసిందే.

దేవుడు మనల్ని భంగపడుటకు పిలువలేదని గ్రహించుకుందాం! జీవాధిపతియైన యేసుక్రీస్తును లేఖనానుసారంగా మాత్రమే బోధించుటకు ఇష్టపడదాం. మన మాలాగున బ్రతికితే మన బ్రతుకులు పండి దేవుని మహిమను మన బ్రతుకుల్లో అనేకులకు చూపే సాక్షులంగా ఉంటామని గుర్తెరుగుదాం! ఆమెన్!!

# నగరాభివృద్ధికి రెండువేల కోట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

రూ.330 కోట్లు విడుదల కు కృషిచేస్తున్నామని ఆయన వివరించారు. డ్రైనేజీకి రూ.450 కోట్లు వెచ్చిస్తామని చెబుతూ గోపాలపట్నం ఫ్లైవోవర్‌ల నిర్మాణానికి రైల్వే నుంచి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి అందరిలో కలగడానికి నగరం లో 108 విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు సుబ్బరామిరెడ్డి చెప్పారు. వీటిని తమ సేవా పీఠంతో పాటు ఎస్‌సి వెల్ఫేర్ చైర్మన్ జాకబ్‌శాస్త్రి పర్యవేక్షి స్తారని ఆయన అన్నారు. విశాఖ అభివృద్ధికి అంకితభావంతో కృషిచేస్తామని ఎమ్మెల్యేలు, మేయర్, కమిషనర్, జాయింట్ కలెక్టర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

# అంతర్జాతీయ రైతు సదస్సుకు ...

**(మొదటి పేజీ తరువాయి..)**


పంటలో విజయవం తంగా ఫలితాలు సాధిస్తున్నామ న్నారు. దేశంలోని వ్యవసాయ రంగంలో అనూహ్యమైన పురోగతిని సాధించడం ద్వారా మరో హరిత విప్లవానికి నాంది పలుకుతున్నట్లు చెప్పారు. వ్యవ సాయం, దాని అనుబంధ రంగాలలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబట్టేందుకు కృషిచేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భావితరాల ప్రయోజనాల కోసం ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సాంప్ర దాయబద్ధంగా మనదేశం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, వ్యవసాయాభివృద్ధితోనే గ్రామీణ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నామని ఆయన చెప్పారు. వ్యవసాయంలో అధికోత్పత్తి సాధించ డం కోసం మరింత సాంకేతిక పురోగతి సాధించాలన్న లక్ష్యంతో వచ్చే మే నెల 6 నుంచి 13వ తేదీ వరకు అమెరికా, సింగపూర్ దేశాలలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. సిఎంతో పాటు వ్యవ సాయం, పరిశ్రమల శాఖల మంత్రు లు, సంబంధిత సీనియర్ అధికారులు కూడా పాల్గొననున్నారు.

**తానా-ఆటా సభల్లో వైఎస్ :**

రాష్ట్రం తరపున పర్యటించనున్న ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం చికాగో, సెంట్‌లూయిస్, శాన్‌ఫ్రాన్సి స్కో, సింగపూర్‌లలో పర్యటించను న్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. మే 7,8 తేదీలలో చికాగాలో తానా, ఆటా ఆంధ్రాకు చెందిన ప్రవాస భారతీయులు నిర్వహించే కార్యక్రమా లలో పాల్గొననున్నట్లు తెలిపారు. సెంట్ లూయిస్‌లో మే 8,9 తేదీలలో ప్రపంచ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరగనున్న ప్రపంచ వ్యవసాయం ఫోరం సదస్సు ప్రారంభోపన్యాసం చేయనున్నట్లు తెలిపారు.

వ్యవసాయంలో పెట్టుబడుల సమీకరణ, బయో ఎనర్జీ, వాణిజ్యం, మౌలిక అభి వృద్ధి తదితర రంగాల పురోగమనంపై ప్రసంగించనున్నట్లు వైఎస్ తెలిపారు.

# ప్రధానిని కలిసిన విశాఖ మేయర్



*విశాఖనగర అభివృద్ధికి ప్రధాని మన్‌మోహన్‌సింగ్ సహకరిస్తానని మేయర్ జనార్ధనరావుకు హామీ ఇచ్చారు. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం నిధుల విడుదలపై ఢిల్లీలో జరిగిన సమావేశంలో అధికారికంగా జనార్ధనరావు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రమంత్రి సుబ్బరామిరెడ్డితో కలిసి ఆయన ప్రధానమంత్రిని కలిశారు. వీరిద్దరూ నగర సమస్యలను ప్రధానికి వివరించి సహకారం అందించాలని కోరారు. జెఎన్‌ఎంయుఆర్‌ఎంలో భాగంగా ఇప్పటి వరకు దాఖలు చేసిన ప్రతిపాదనలను ప్రధానికి వివరించారు. నగరంలో మంచినీటి పంపిణీ వ్యవస్థ మెరుగు, భూగర్భ డ్రైనేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రూపొందించిన ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసి నిధులను మంజూరు చేయాలని కోరారు.*

వశిష్ట
యూనివర్సల్ మ్యారేజెస్
క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల
కన్వర్టెడ్ క్రిస్టియన్స్
సంప్రదించండి




43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
| --- | --- |
| 1-9-286/2, | 2-5-305/ ఐబిబి లేన్, |
| బస్టాప్ దగ్గర, | నక్కలగుట్ట, హనుమకొండ, |
| రామనగర్ గుండు, | వరంగల్-506001, |
| హైదరాబాద్-500044 | ఫోన్ : 0870-3209080 |
| ఫోన్ : 040-27074090, | 9394608090, |
| 9393608090, 9247802007 | 93463 57360 |

ఉచితం!
'ప్రభువునందు నిద్రించిరి'
క్లుప్తంగా వ్రాసిపంపిన మరణవార్తల ప్రచురణ
ఉచితం... చందాదారులకు మాత్రమే
ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588

శుభవార్త
ఎడిటర్‌ను సంప్రదించండి
9849134647
పదిమందిని చందాదారులుగా
చేర్పించండి. ఒక సంవత్సరం పాటు
'క్రైస్తవనాడు'ను
ఉచితంగా పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 16 ఏప్రిల్ 1-15, 2007

## ఐక్యత ఇంకెప్పుడు ?

నేడు అనేకచోట్ల క్రైస్తవం మీద నిందలు వేస్తున్నవారు ఎక్కువగా కనబడుచున్నారని మీడియాపై అవగాహనగలవారు సులువుగా గ్రహించగలరు. క్రైస్తవనాయకులం అనువారు వాటిని చూస్తూ ఊరుకుంటున్నారనే అపవాదు విశ్వాసుల్లో బలంగా విన్పిస్తుంది. ఎందుకిలా జరుగుతోందని విజ్ఞులైన, పండితులైన క్రైస్తవులను వివరణ అడిగితే..నాయకులనే వాళ్లలో ఐక్యత లోపించుటేయని చెప్తున్నారు. నాయకులనేవారు ఖండించుటకు కూడా ఆసక్తి కనబర్చుటలేదని అనేకుల అభిప్రాయం. దీనికంతటికి కారణం నాయకుల్లో ఐక్యత లోపించుటేయని సులువుగా చెప్పవచ్చును. క్రైస్తవ్యాన్ని, క్రీస్తుని ఎవరేమనుకున్నా మనకేం అనే విపరీతధోరణి కలవారే క్రైస్తవనాయకుల్లో ఎక్కువగుచున్నారని వినికిడి, నాయకులు ఎవరి సామ్రాజ్యాలు వారే స్థాపించుకుంటూ వాటిని కాపాడుకొనుట యందే తలమునకలగుచున్నారని బైబిలును ప్రేమించు పండితులెందరో తమ బాధను తెలియజేయుచున్నారు బహిరంగంగానే. దేవుని ప్రేమను తన బోధనలలోను, ప్రవర్తనలోను లోకానికి కనబరిచిన యేసుక్రీస్తు ప్రకటించిన దేవుని రాజ్య సువార్త విస్తరించాలనే కనీస జ్ఞానం లోపించిన వారుగా అనేక క్రైస్తవ నాయకులు విలసిల్లుచున్నారనే వాదన బలంగా వినబడుతోంది. ఎవరి దారి వారిదను చందాన వారి ఆలోచనలు సాగుట వలననే క్రీస్తు సామ్రాజ్యం (పరలోక సామ్రాజ్యం అనగా ఆత్మీయ సామ్రాజ్యం) విస్తరించుట బహుకష్టతరంగా అన్పిస్తుంది. క్రీస్తు పేరు చెప్పి మన బ్రతుకులలో వైభవం కనబర్చుటయే పరమావధికారాదు. క్రీస్తుని గూర్చి ఎటువంటి విమర్శలేక సద్విమర్శ వస్తే నాయకులందరూ ఐక్యమై కూలంకషంగా చర్చించి తగువిధంగా పత్యుత్తరమిచ్చువారిగా ఉండాలనే అందరూ అభిప్రాయపడుచున్నారు. ప్రభువైన దేవుడు కూడా కోరేది సహోదరుల ఐక్యతనే. మన బ్రతుకుకాలమంతా ఒకరిపై ఒకరు అధికారం చలాయించుటకే వ్యర్థ పరిస్తే క్రీస్తును ఘనపర్చేదెప్పుడు. బ్రతుకు కాలమంతా ఒకరిని విబేధిస్తూ సాగితే ఐక్యత ఇంకెప్పుడు... ఆలోచించండి! ఆయన కన్నులారా నరులను పరీక్షించు దేవుడు, మన డంభం, ఆడంబరం, ఇవేవీ మనల్ని రక్షింపలేవు. ఆయన ఉగ్రతే మనమీదికి వస్తే ఎవరు మనలను రక్షింపగలరు? దుర్దినములు మనబ్రతుకుకాలంలో రాకమునుపే జాగ్రత్తపడదాం. ఐక్యతకలిగి ప్రభువు సామ్రాజ్యం విస్తరించుటకు మన వంతు బాధ్యత మనం భూమిపై జీవించి ఉండగానే నిర్వర్తిద్దాం-ఆమెన్.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

4

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

భూమి బహుగా ఫలించి మానవజాతి మనుగడ సాగాలంటే మనం ఎలా జీవించాలో దేవుని మాటలలో మునుపటి క్రైస్తవనాడులో చూసారు. దేవుడు తనపిల్లలైన మనకోసం, మనుగడకోసం బహుజాగ్రత్తలు తీసుకున్నట్లు బైబిలునందున్న అనేక వచనాలు ధ్యానించుట వలన తెలుస్తూ మనల్ని అబ్బురపరుస్తుంటాయి. ఎందుకు దేవునికి మనపై అంతప్రేమ? ఆయన మనందరకును కన్న తండ్రి కాబట్టి, దేవుని ఆజ్ఞలు ధ్యానిస్తూ మన బ్రతుకులు పండించుకుంటే మన బ్రతుకులెలా ఆనందిస్తాయో లేఖనంలో చూశారు. ఆలేఖనంలో 'నీ' ధాన్యము, 'నీ' ద్రాక్షారసము, 'నీ' నూనె, 'నీవు' తిని తృప్తి పొందుదువు. 'నీ' చేలయందు, 'నీ' పశువులకు గడ్డి మొలిపించెదనని వ్రాయబడింది. ఎంతగొప్ప ఆశీర్వాదం దేవుడు మనకు ఇస్తున్నాడు. పొందుటకు ఇష్టపడువారే ఆయన పిల్లలు. పైలేఖనంలో అంతటా 'నీ' అని వ్రాయబడింది. అనగా మనదైనదాన్నే మనం అనుభవించాలి. పరుల భూమి, పంట కాకూడదని దేవుని వాక్యం చెప్తుంది. మన ఆలోచనలు కూడా 'మా' అన్నమే మేము తిందుము, 'మా' వస్త్రాలే మేము కట్టుకొందుము. 'నీ పేరు' (దేవుని) పెట్టి మా నిందలు తీసివేయుమని దేవునితో చెప్పువారికి ఆయన ఆశీర్వాదం బహు వేగంగా లభించునని తెలుస్తుంది. నేటి దినాలలో ఎందరు పై విధంగా సొంత వాటినే అనుభవిస్తున్నారు. ఇతరుల సొమ్మును ఆస్తులను ఎలాగైనా తమ వాటిగా చేసుకొనుటకు ఇష్టపడువారును అనేకచోట్ల కనబడ్తుంటారు. అందువల్లే సమాజంలో శాంతి భద్రతలు కరువగుచున్నాయని మనకు తెలును. దేవుని మాటలయందు భయభక్తులతో జీవిస్తే భూమిపై మన బ్రతుకుకాలమంతా సుఖసంతోషాలకు లోటేం వుంటుంది.! మనమలా జీవిస్తే భూమి తన ఫలాన్ని మనకు తప్పక ఇస్తుందని దేవుని వాక్యం చెప్తుంది. దేవుని ఆజ్ఞను తూ.చ.తప్పకుండా భూమి తన చుట్టూ తాను తిరుగుటలో కాని, సూర్యునిచుట్టూ తిరుగుటలో కాని, ఎక్కడను క్రమం తప్పినట్లు లేదు. దేవుని ఆజ్ఞను పాటిస్తూ భూమి దేవుని ఘనంగా స్తుతిస్తుంది. మరి మనమో ప్రతిక్షణం దేవుని ఆజ్ఞలను మీరుతూనే ఉంటున్నామేమో! అందును బట్టియే మానవ జీవితాలలో అశాంతి పెరుగుతుందేమో మనల్ని మనమే లేఖనం ప్రకారం పరీక్షించుకుంటూ సరిచేసుకుందాం. భూమి దేవుని ఆజ్ఞను పాటిస్తున్నట్లును తద్వారా దేవుని ఆశీర్వాదాలు పొందుచున్నట్లును లేఖన భాగంలో చూద్దామా...

**✶ ఎట్లనగా, భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును.**

పై లేఖనం చదివినవారుగా ఎంతో ఆశ్చర్యం కలిగించుట లేదా? ఆలోచించండి! ఎందుకు భూమికి అంత శ్రద్ధ మనపై అన్పిస్తుంది కదూ. శ్రద్ధ భూమిది కాదు ప్రియుఃలారా మనందరి తండ్రియైన దేవాది దేవునిది. ఆయనకు మనపై ఉన్న అపార ప్రేమకు పరాకాష్టే ఈ అక్షరసత్యం. కాదన గల ఆధ్యాత్మిక వాదులెవ్వరు? ఉండబోరు సుమా!

## పాఠకుల ఆలోచనలలో.... క్రైస్తవనాడు, చదువుటకుగల కారణాలలో కొన్ని...

ప్రభువైన యేసుక్రీస్తును అత్యద్భుతంగా, ఆశ్చర్యకరరీతిలో రకరకాల పేర్లతో వర్ణించుట. ముందుగా ఆయనకిచ్చి ప్రతిఫలం పొందగలవాడెవడని వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు ఇష్టపడి మొదటిపేజీలో యేసుక్రీస్తుని వర్ణించుట 'క్రైస్తవనాడు' ప్రత్యేకత.

సమకాలీన రాజకీయ వార్తలు, సమీక్షలు వీలును బట్టి ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూ ఎన్నదగిన ఎడిటోరియల్ 3వ పేజీలో...

దేవుని జ్ఞానం అనంతమైనదని మానవవిజ్ఞానం అందులో కొంతమాత్రమేనని శాస్త్రవేత్తల పరిశోధనలను సమకాలీన పరిస్థితులతో సరిపోల్చుతున్న వైనం మనకును, విద్యార్థులైన మన పిల్లలకోసం... అద్భుతంగా అనిపించునట్లు సాగుతున్న వివరణలు... 3వ పేజీలో....

సంచలనాత్మక రచనలు, మీటింగుల వివరాలు, టి.వి. కార్యక్రమాలు

"చాకిరేవు" బూజుపట్టిన సిద్ధాంతాలకు చెల్లుచీటి, వాక్య ప్రకారం సరిచేస్తూ వివరించుట, సరిచేయుటే చాకిరేవు - 5వ పేజీలో...

తెలుసుకుందాం! క్రైస్తవ పత్రికలలో కానరాని నూతన ఆలోచనే తెలుసుకుందాం! అనేక విజ్ఞాన, చరిత్ర, అంతరిక్ష సంబంధ విషయాలను టూకీగా మనకోసం... విద్యార్థులైన పిల్లలకోసం జనరల్ నాలెడ్జ్‌కి, కాంపిటీషన్ పరీక్షలకు ఉపయోగకరంగా ఉండునట్లు తెలియజేస్తున్నదే. "తెలుసుకుందాం"!

బైబిలుకు సంబంధించిన కథా కథనాలు, వివరణా పూర్వక వ్యాసాలు

"మినిస్ట్రీలు" చేయవలసిందేమిటి? చేస్తున్నదేమిటి? సంచలనాత్మకంగా వివరించబడుచు సరియైన విధంగా సేవజరగాలని, ప్రభువుకు మహిమగా మినిస్ట్రీలుండాలని సాగే వివరణే మినిస్ట్రీలు. నిస్సంకోచంగా తప్పులను ఖండిస్తూ బైబిలు ప్రామాణికంగా వ్రాయబడుచున్న కథనాలు అపూర్వం, అనితరసాధ్యం అనిపించినట్లు.... మనకోసం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం

సువార్త సభలు, మందిర ప్రతిష్టతలు, సేవకుల సేవా జీవితాలు క్రైస్తవులు ఆధ్యాత్మికంగా బలపడుటకొరకు... వీలును బట్టి ప్రచురించుట.

### మామాట

క్రైస్తవలోకంలో ఇంతవరకూ ఇటువంటి పత్రిక రాలేదని అనిపించుకొనే విధంగా మొదటనుండి చివరి పేజీవరకు ఉన్న రచనలు మీకును ఆమోదయోగ్యంగా అనిపిస్తే వెంటనే చందాదారులై ప్రోత్సహించి, ప్రభువును బలీయంగా ప్రకటించు పత్రిక క్రైస్తవనాడు అని చెప్తూ మీ స్నేహితులను, బంధువులను కూడా క్రైస్తవనాడు పాఠకులుగా చేర్చాలనే మా ఆకాంక్షను తీరుస్తారు కదూ...

మనకున్న అనేక పత్రికలలో క్రైస్తవనాడు ప్రత్యేకమైనదని మీరు చదువుట మొదలుపెట్టగానే తెలిసిపోతుందని మా ప్రగాఢ విశ్వాసం! మా కొరకు ప్రార్థించండి.

# మార్కెటింగ్ సపోర్ట్
(MARKETING SUPPORT)

రచయితలకు, కవులకు, ప్రచురణకర్తలకు (పబ్లిషర్స్)
సి.డిలు, డి.వి.డిలు, క్యాసెట్లు, ప్రొడక్ట్స్...
మొదలగునవి తయారీదారులకు సదవకాశం

పుస్తకములు, సిడిలు, డివిడిలు,( క్రిస్టియన్/జనరల్) రాష్ట్ర వ్యాపితముగా, దేశ వ్యాపితముగా (తెలుగు, హిందీ, ఇంగ్లీషు... మొదలగు అన్ని భాషలలో డిస్ట్రిబ్యూషన్, మార్కెటింగ్, ప్రింటింగ్ మరియు ఇతర అంశములలో సహకారము (SUPPORT) కావలసిన వారు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 9397802505, 9396862506

## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588


# మనలో మాట !

– సైమన్ డేనీ

దేవుని సృష్టిలో కొన్ని జీవరాసుల్ని శ్రద్ధగా పరిశీలించినపుడు మనకు చాలా ఆశ్చర్యంగా వుంటుంది. మనం పూర్తిగా నిర్లక్ష్యం చేసే జంతువు పంది. దాన్నే తీసుకుందాం - అది ప్రతీ కాన్పులో 13వరకు పిల్లల్ని పెడుతుంది. రెండు సంవత్సరాలైనా తిరక్కముందే, తల్లికాకుండా, కేవలం పిల్లల ద్వారానే 25-40 వేల రూపాయల ఆదాయం ఉంటుంది. అతి సామాన్యమైన పక్షి కోడి. కేవలం అది పిల్లగా వున్నప్పుడు దాని విలువ 4 రూపాయలే! అది సంవత్సరానికి 250-300 గుడ్లు పెడుతుంది. ఈనాటి ధర రూ. 2.25 ప్రకారం సంవత్సరంలో 675 రూపయాలు సంపాదించిపెడుతుంది. మీకు తెలిసిన ఉదాహరణలు మరెన్నో ఉంటాయి.

విజయవాడ దగ్గరున్న గన్నవరం పందిమాసానికి ప్రసిద్ధి. (ఇంగ్లీషులో పోర్క్ అంటారు) చదవడానికే అసహ్యంగా ఉంది కదూ! నేను ఆ ఫ్యాక్టరీలోకి వెళ్లి మొత్తం అన్ని కార్యక్రమాలు శ్రద్ధగా, ఓపికగా చూసి, వివరాలన్నీ వ్రాసుకున్నాను. అన్నింటి కంటే ముఖ్యంగా, వెంటనే నన్ను "అయ్యో ప్రభువా" అని గట్టిగా పలికించింది ఒక నిజం. అక్కడ డాక్టర్, పొట్ట చీల్చి టేబుల్ మీద ఉంచిన ఒక పంది శరీరాన్ని వివరిస్తూ పాఠం చెప్తున్నాడు. "ఇవి గర్భసంచులు" అన్నాడు. "ఓహో" అనుకున్నాను. "మొత్తం 13 వున్నాయిక్కడ" "అయ్యో ప్రభువా నీవెంత జ్ఞానివి. మనిషికి ఒక్కటే పెట్టావు" అన్నాను. నా కళ్లు నీళ్లతో నిండిపోయాయి. దేవుడు తన సృష్టిని ఎలా చేసుకోవాలో ఆయనకే తెలుసు. ఉదాహరణకు యోబు 38, 39, 40, 41 అధ్యాయాలు చదవండి. సృష్టిలో సకలమైన వాటిని సృష్టిస్తూ "అది మంచిది" ఇది మంచిది అనుకున్నాడు - ఆది 1:4,10,12,18,21,25, 31 చదవండి. కానీ మనిషిని ఆదామును పురుషుణ్ణి చేసినపుడు అలా అనలేదు. స్త్రీని - హవ్వ చేసినపుడు అలా అనలేదు. ఎంత ఆశ్చర్యం! మానవులు తన ఆజ్ఞను మీరుతారని భవిష్యత్తు తెలిసిన దేవుడాయన. ఆకాశములు, భూమి, దానిలో నున్న సమస్తము ఆ దేవుని మహిమను వివరిస్తున్నవి, ప్రచురపరుస్తు న్నాయి. కానీ "నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని, వారు నా మీద తిరగబడియున్నారు, పాపిష్టి జనమా, దోషభరితమైన ప్రజలారా, దుష్టసంతానమా (సాతాను సంతానం) , చెరుపు చేయు పిల్లలారా.... ప్రతివాడు నడినెత్తిన (మెదడు) వ్యాధి (బ్రెయిన్ ట్యూమర్లు, మెంటల్ నరాలు పగిలిపోవడం) కలిగియున్నాడు. ప్రతివాని గుండె బలహీనమయ్యెను (లో బీపీ, హై బీపీ, రక్తనాళాల్లో, ధమనుల్లో, సిరల్లో కొవ్వు ఎక్కువ అవడం, నరనరాల్లో సారాలు, బ్రాందీలు, అరకాలు మొదలుకొని తలవరకు స్వస్థత కొంచెమైనను లేదు - అరికాళ్లలో మంటలు, అడుగడుక్కీ నొప్పి, చీలమండలాలు పనిచేయవు. మోకాళ్లకు పాదాలకు మధ్యలో కండరాలు, నరాలు నొప్పి నడుం నుండి మోకాళ్ల వరకు నరాల బాధ, మోకాళ్ల వంచలేము, తుంటి నరాలు పనిచేయక, అడుగు తిన్నగా పడక, కటిస్థలంలో సుఖరోగాలు, అంటుకున్న రోగాలు, అంటించుకున్న రోగాలు, నడుం నుండి మెడవరకు బొజ్జలో క్రొవ్వుపొర మందమై, తిన్నది అరక్క, ప్రేగుల్లో రంధ్రాలు, కడుపులో గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్, కాలేయంలో తెలీని జబ్బు, ఊరిరితిత్తులు సరిగా పనిచేయక, ఊపిరి ఆడని జబ్బులు, ఊపిరితిత్తుల్లో ప్రాణ వాయువుకు బదులుగా పొగ+ఆకు యొక్క పొగ, నాటుసారాలతో రంధ్రాలు పడిన తిత్తులు, క్రొవ్వు పేరుకుపోయిన గుండె... మెడపై భాగంలో నోటినిండా ఖైనీ, 5000లు, 6000లు, విషం కలిపిన పొగాకు, గారపట్టిన, పుచ్చుపోయిన పళ్లు, పాచికంపు కొట్టే నాలుక, రంధ్రాలు పడుతున్న పెదాలు - ఎక్కడ చూచినా గాయములు, దెబ్బలు, పచ్చిపుండ్లు - ఇదీ మన గురించి దేవుడు చెప్పింది - యెషయా 1:3-6.

(ఇంకావుంది)


## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ఆ పైబడినదై ఉండాలి.**

సంప్రదించండి! బలపరచండి!!

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ.600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

**క్లుప్త ప్రకటనలు:**

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ.300లకే ప్రచురిస్తాం.

ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588


## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు

- ఎడిటర్



## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 3

## సంఘాలలో...కూటములలో... కాపరుల విశ్వాసుల బాధ్యత

### క్రీస్తు సంఘం

### బెతెస్థా సంఘం

### బాప్టిస్టు సంఘం

### పెంతెకోస్తు సంఘం

### లూథరన్ సంఘం

**సంఘానికొక సిద్ధాంతం! సిద్ధాంతానికొక సంఘం! అనుచందాన సంఘాలు విలసిల్లుచున్నాయని తెలుస్తుంది. అది విశ్వాసులలో కలిగే గలిబిలికి కారణంగా భావిస్తున్నారు.** ఎందుకంటే విశ్వాసులు తమకున్న పరిధిలో అనుకూలంగాను, సమయాన్ని బట్టి తమకు దగ్గరున్న సంఘానికి వెళ్తుంటారు. ఆ విధంగా కొన్నాళ్ళు గడిచిన తర్వాత విశ్వాసులు అనివార్యకారణాల వల్ల వేరొక సంఘానికి వెళ్తే బోధను బట్టి మనసులో అనేక అలజడులేర్పడుతుంటాయి. ఎందుకనగా వారు మునుపు వెళ్ళిన సంఘ కాపరి నడిపింపు, వాక్యం చెప్పు ధోరణి ఒక విధం. అనివార్య కారణాల వల్ల వెళ్లి ఆలకించిన సంఘకాపరి నడిపింపు, ధోరణి ఇంకొక విధం. అధికశాతం వారి చేతుల్లో ఉన్న బైబిలు ఒకటే! సంఘాలలో ఆచార వ్యవహారాలు అత్యధికంగా ఆక్రమించుకొని వాక్యానికి సమయం ఇచ్చుటలేదని ప్రస్ఫుటంగా కనబడ్తుంది, వినబడ్తుంది. సంఘాలలో అలా చేయాలి, ఇలా చేయాలి అని నియమించిందెవరు? దేవుడు కాదుగా, మరి ఈ పద్ధతులెలా వచ్చాయి? ఆలోచించండి! ఆలోచిస్తే మనుష్యులు ప్రవేశపెట్టినవని ఇట్టే మనకు తెలిసి పోతుంది. బైబిలేం చెపుతుందని చూస్తే మనుష్యుల పారంపర్యాచారములు గైకొని ఆరాధించుట వ్యర్థమంటుంది. మరి సంఘస్థులెవరూ అవి చదువుట లేదా? వారు కూడా అవే పద్ధతులు పాటించుట వలన లేఖనాలు చదివి గ్రహించి పాటించుటలేదని సుళువుగా గ్రహించవచ్చు. మన పితరులు చెప్పారు. తండ్రులు చెప్పారు.. కుమారులు చెప్పారు.. మనవళ్ళు చెబుతారు అనుట న్యాయమా? అలా అనుకుంటూ వంశపారంపర్యంగా బోధిస్తే క్రీస్తుకు వారు చేసిన అన్యాయం ఇంతకుమించి ఇంకొకటుందా? ఉండదు. వారు ఏర్పరచిన పద్ధతులు వాక్యప్రకారం లేకుంటే దేవుని వాక్యం వారినేమంటుందో చూడండి...

**✶ భూమి చాళ్లలో విషపుకూర పెరుగునట్టుగా దేశములో వారి పద్ధతులు బయలు దేరుతున్నవి.**

దేవుని మాటలు వ్రాయబడ్డాయంటే జాగ్రత్త కలిగివుండుటకే అని మనకు తెలుసు. ఆ మాటను నిజం చేయుటకు మనల్ని పద్ధతులేర్పరచుకోమని దేవుడు చెప్పలేదు. భవిష్యత్తు తెలిసిన వాడే దేవుడు.భవిష్యత్తులో మానవులు ఏర్పరచుకోబోయే పద్ధతుల్ని "విషపుకూర" (తింటే చనిపోతాం)తో పోల్చాడు దేవుడు.

అవి మనం పాటించరాదని, దేవుడు మనకు బుద్ధి కలుగుటకే పై లేఖనాన్ని వ్రాయించి ఉంచాడని గ్రహించుకొనువారే దేవుని మనసెరిగినవారు. (సశేషం)

## తెలుసుకుందాం!

- ❖ అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) క్రీ॥శ॥ 1905 ఏప్రిల్ 11వ తేదీన ప్రతిపాదించాడు.
- ❖ అంతర్జాతీయ కార్మిక సంస్థ క్రీ॥శ॥ 1919 ఏప్రిల్ 11 తేదీన స్థాపించబడింది.
- ❖ భారతీయ కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలింది ఏప్రిల్ 11తేదీన క్రీ॥శ॥ 1964లో.
- ❖ భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచినందుకు గెలీలియో గెలీలీని క్రీ॥శ॥ 1633 ఏప్రిల్ 12వ తేదీన మతపెద్దలు రోమ్‌నగరంలో విచారించడం మొదలుపెట్టారు.
- ❖ క్రీ॥శ॥ 1912 ఏప్రిల్ 14వ తేదీన టైటానిక్ నౌక రాత్రి 11.40 నిమిషాలకు ఐస్‌బర్గ్‌ను ఢీ కొంది. తెల్లవారుజామున 2.20 నిమిషాలకు (ఏప్రిల్ 15తేది) పూర్తిగా మునిగింది. సుమారు 15వందల మంది చనిపోయారని అంచనా.
- ❖ టైటానిక్ దురంతం జరుగక మునుపు పద్నాలుగేళ్లక్రితం మోర్గాన్ రాబర్ట్‌సన్ ఫ్యుటిలిటీ అను నవల ఏప్రిల్ నెలలోనే వ్రాసాడు. కధాంశం.. ఒక పెద్దనౌక ఐస్‌బర్గ్‌ను ఢీకొనడం టైటానిక్ దురంతం జరిగిందీ ఏప్రిల్ నెలలోనే.
- ❖ క్రీ॥శ॥ 1867లో హిమాచల్‌ప్రదేశ్‌లో రీడ్‌వార్‌బ్లర్ పక్షిని సట్లైజ్ లోయలో కనుగొన్నారు. ఆ తర్వాత కనుమరుగైన ఈ పక్షి సుమారు 140 సంవత్సరాల తర్వాత క్రీ॥శ॥ 2006,మార్చి 8న ఫిలిఫ్‌రౌండ్ అనుశాస్త్రవేత్త థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కనుగొన్నారు. పెద్దముక్కు ఈపక్షి కలిగి ఉండుట ప్రత్యేకత.
- ❖ క్రీ॥శ॥ 1956లో రాబర్ట్ అడ్లర్ టి.వి.రిమోట్ ను రూపొందించారు.
- ❖ శస్త్రచికిత్స చేస్తున్నప్పుడు రోగి గనుక మరణిస్తే ఆ వైద్యుడి చేతులు నరికేసేవారట. ప్రాచీన ఈజిప్టులో.
- ❖ హైదరాబాద్ మనరాష్ట్రంలో జిల్లాలన్నింటికంటే చిన్న జిల్లా.
- ❖ దూరదర్శన్ న్యూస్ డైరెక్టర్ పట్నాల సుధాకర్ విశాఖవాసి. కాలేజీకి వెళ్ళకుండానే 76 డిగ్రీలను ఆయన సాధించారు.
- ❖ సెల్‌ఫోన్ల వినియోగంలో భారత్‌ది చైనా, అమెరికా, రష్యాల తరువాతస్థానం.
- ❖ బ్రూస్‌లీ చేసే ఫైట్స్‌లో కదలికలను సినిమాల్లో కొంత స్లోచేసి చూపించవలసివచ్చేది.
- ❖ భూకంపాలను రికార్డు చేసే సెస్మోమీటర్‌ను జె.డిపర్‌బెన్, 1841లో కనిపెట్టారు.
- ❖ బాలలు "తల్లిదండ్రుల సంపద" అని షేక్స్పియర్ చెప్పారు.
- ❖ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో చిత్రించిన అన్ని చిత్రాలలోకీ సర్వోత్కృష్టమైన "గుయెర్నికా" పెయింటింగ్ ఫాసిజపు క్రౌర్యానికి దర్పణం పట్టింది.
- ❖ ప్రపంచంలో అత్యంత పెద్ద నవలగా పేరొందిన ప్రసిద్ధ రచయిత టాల్‌స్టాయ్ రచన "సమరం -శాంతి"
- ❖ లండన్‌లో క్రికెట్ క్లబ్ 1774లో స్థాపితమైంది.
- ❖ ఇతర మతాలని చక్కగా గౌరవించలేని మనిషి తన మతానికి తానే అపచారం చేసినవాడవుతాడు. - ఇందిరాగాంధీ.
- ❖ గ్రేట్ పాండా ఎడారి ఆస్ట్రేలియాలో ఉంది.
- ❖ ఆఫ్రికా నుంచి యూరప్ ఖండాన్ని జిబ్రాల్టర్ జలసంధి విడదీస్తుంది.
- ❖ దక్షిణాఫ్రికాలో మహాత్మగాంధీ నడిపిన పత్రిక "ఇండియన్ ఒపీనియన్"
- ❖ కేలూచరణ్ మహాపాత్రో ఒడిస్సీ నృత్యకళాకారుడు.

సేకరణ:- **వై.ఎల్.రవిరాజు**, గ్రేటర్‌విశాఖ

**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**

మీ... మా...
క్రైస్తవనాడు
చందాదారులై
సువార్తకు
సహకరించండి
ఆధ్యాత్మిక మేలు
పొందండి

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 98491 34647

# బుద్ధి నిన్ను కాపాడును నిన్ను రక్షించును సామె 2: 11, 12.

- మాదం భాస్కర్, కడప

(గత సంచిక తరువాయి...)

మనలను చూసి ఇతరులు మరి అధికముగా భయపడినట్లు దేవుడు మనకు తోడుండాలంటే దావీదువలె మనము కూడా సుబుద్ధి కలిగి ప్రవర్తించాలి.

తప్పిపోయిన కుమారుడు కూడా స్వబుద్ధితో తండ్రిని విడిచి సొంత ఇల్లును, ఊరును విడిచి బయటికి దూరదేశమునకు వెళ్ళాడు. ఏమైందో చూద్దాం..

**సుబుద్ధి - అందులోని ఫలితాలు :**

తండ్రి ప్రేమకు దూరమవటం దినదినము చెడిపోవటం, శ్రేష్టమైన తండ్రి ఆస్థిని దుర్వ్యాపారము వలన పాడు చేయటం, చివరికి పందులు తిను పొట్టుతో కడుపు నింపుకోవాలని ఆశపడటం అది కూడా దొరకని దీనస్థితికి చేరటం. తండ్రి సహవాసం కోల్పోయి పందుల యజమానితో సహవాసం చేయవలసి వచ్చెను. స్వబుద్ధిని ఆధారము చేసుకున్న ఈ చిన్న కుమారుడు ఎంత దౌర్భాగ్య స్థితికి చేరుకున్నాడో చూడండి. స్వబుద్ధితో చెడు వ్యసనాలకు బానిసై ఉన్నది ఊడగొట్టుకుని చెడిపోయాడు. దుష్టుల మార్గంలో మూర్ఖముగా మాటలాడువారి చేతిలో పడితే ఎవరి పరిస్థితియైనా అంతే మరి.

మరొక సంఘటన మత్తయి 25:1,2,10 వచనాల్లో చూస్తాం. బుద్ధిలేని కన్యకలు తమ స్వబుద్ధిని ఆధారము చేసుకొని నూనెతో సిద్ధపడక నిర్లక్ష్యంగా నిద్రమత్తులై మెలకువలేని విధంగా ప్రవర్తించారు. తత్ఫలితంగా పెండ్లి కుమారుని ఎదుర్కోలేక వెనుదిరగవలసి వచ్చింది. పరలోకపు గుమ్మం వరకు వెళ్ళి అందులో ప్రవేశించలేక తిరిగి భూమిమీద పడినట్లు వుంది కదూ వీరి పరిస్థితి? ఇందులోని పెండ్లి ప్రకటన 19:7లో వున్న ఛాయారూపంగా మనం గ్రహించాలి.

పై రెండు సంఘటనల ద్వారా మనం గ్రహించవలసిన ఆత్మీయ సత్యం ఏమనగా బుద్ధిలేని కన్యకలైతే తలుపు వేయబడింది గనుక వెనుదిరిగి వచ్చింది. గాని బుద్ధిగలిగిన కన్యకలు సుబుద్ధి కలవారు కనుక పెండ్లి కుమారునని చేరుకోగలిగారు.

అదేలాగున స్వబుద్ధిని ఆధారము చేసుకుని ఎదుటికి వెళ్ళి చెడిపోయిన ,తప్పిపోయిన బుద్ధి తెచ్చుకున్నాడు (అయితే బుద్ధి వచ్చినపుడు...అని లూకా 15:7లో వ్రాయబడింది) తండ్రియొద్దకు వెళ్ళాడు తప్పును క్షమించమని తండ్రిని కోరాడు. పరలోకపు తండ్రిని కూడా జ్ఞాపకం చేసుకున్నట్లు చూడగలం. 18వచనం అంటే స్వబుద్ధి సుబుద్ధిగా మారింది. మారుమనస్సు పొంది తండ్రి యొద్దకు వచ్చుటకు ఇష్టపడ్డాడు, రక్షించబడ్డాడు.

ప్రియసోదరుడా, సోదరీ! మన ప్రభువు యోహాను 6:3లో ఈలాగున చెప్పాడు. “నా యొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటకు త్రోసివేయను.” ఎంత గొప్ప ప్రేమగల మాట ఇది. అందుకే నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము.

దావీదు వలే సుబుద్ధి కలిగి నడుచుకొనుము. (సు)బుద్ధి కలిగిన కన్యకలవలే సిద్ధ పడుము. అప్పుడు పరలోక ప్రవేశము నీకు లభించును., తప్పిపోయిన చిన్న కుమారుని వలే పశ్చాత్తాపడి ప్రభువు యొద్దకు రమ్ము. అప్పుడు కాపాడబడెదవు. రక్షింపబడుదువు. దేవుడు మిమ్ములను దీవించును గాక.

# లోకంపోకడ

ఎందరో గొప్పవార్ల జీవితాలు వారి చివరి దినాల్లో దుర్భరంగా గడుపుట మనకు తెలిసిన సంగతే. మనలో అనేకులకు అటువంటి వారు తారసపడినపుడు వారిని కదిపితే వారలా అగుటకు చాలా కారణాలు చెప్తుంటారు. కొందరు మా తాతలనుండి దానధర్మాలు చేయుటవల్ల ఇలా అయ్యామని చెప్తారు. మరికొందరు జరుగుబాటు బాగున్న కాలంలో కన్ను మిన్ను కానక తిరిగామని అందుకే మాకీ స్థితి దాపురించిందని చెప్తారు. ఇంకొందరు వెనుకా ముందూ లేక అపాత్ర దానాలు చేసామని చెప్తారు. ఏదైతేనేం వారు వారి చివరి దినాల్లో దుర్భర పదారిద్ర్యంతో గడుపుట బాధాకరమే. మన ముందు తరంలోను, ప్రస్తుత తరంలోను అటువంటి వారనేకులు కనబడ్డారు. వారివల్ల సహాయం పొందిన వారెందరో గొప్పవారై జీవిస్తున్నారని కూడా చెప్తుంటారు. అలా ఎవరైన ఉంటే వారు వీరిని ఆపదలో ఆదుకొనుట మానవత్వం అనిపించుకొంటుంది. వారిని చేరదీసి కడవరకు బ్రతుకుటకు ఏర్పాటు చేయుట దైవత్వం యొక్క లక్షణంగా విజ్ఞులు చెప్తారు.

కొందరైతే దాన ధర్మాలు చేసేవారు ఇస్తున్నంతకాలం వారిని పొగడ్తూ, తమ కొరకు ఆస్తులు కూర్చుకుంటున్న వారిగాను కనబడ్డారు.

ఇటువంటివారు అనేకచోట్ల మీకును తారసపడే ఉంటారు. అలాంటివారిని మేము చాలామందిని చూసాం అని మనతో కొందరు చెప్పగా వింటుంటాం. వీరిని గూర్చే చాలా జాగ్రత్త ఉండాలి. వీరి పొగడ్త ఎంతసేపు అవతలివారిని బుట్టలో వేయుటకే. దాంతో వీరి ఆస్తులు పెంచుకొనుటకేనని సహాయం చేయువారు గ్రహిస్తే మంచిది. మనకైతే (క్రైస్తవులు) దేవుడు తన గ్రంధమందు వ్రాయించిన లేఖనాలు రక్షణగా నిలచి కాపాడతాయి. దానధర్మాలు, సహాయాలు ఎలా చేయాలని వ్రాయబడి ఉన్నవో చూద్దాం...

**✶ మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును.**

ఇంతకూ మేలైనది ఏమిటని ఆలోచిస్తే.... తిండి, బట్ట, ఇల్లు, వాహనం లేక మందిరం అనుకుంటే అది లేఖన ప్రకారం తప్పేసుమా! మేలు మేలుగానే కనబడాలి కీడుగా మారరాదు. తిండి మేలంటే ఒకరు కొన్ని పదార్ధాలు తినవచ్చు. ఇంకొకరు అవే పదార్థాలు తినరాదు. స్వీటు ఒకరు తిన్నా బ్రతుకుతారు. ఇంకొకరు తింటే ఛస్తారు. అన్నివిధాలా తిండి మేలుకాదని ఇంకను అనేక విధాలుగా గ్రహించవచ్చును. అలాగే బట్ట, మనమిచ్చు బట్ట ఇంకొకరికి మేలు కొరకే కదా! అది చిరిగితే మనంచేసిన మేలు వారికి ఉపయోగం లేనట్లే. చిరిగినట్లే! ఇల్లు..... బీదలకోసం ఇవ్వబడుచున్న ఇండ్లు ఎవరి ఆధీనంలోకి వెళ్ళిపోతున్నాయో ప్రతిదినం టీవీలలో, పేపర్లలో మనం చూస్తుంటాం. అదేకోవలోకి మందిరాలు, వాహనాలు మొదలగునవి వస్తాయి.

పైవన్నియు మేలుకానపుడు మేలైనదేది? దేవుని వాక్యమే, కాదనగలవారెవరు? మనం దేవునియొద్దనుండి ఉచితంగా పొందితిమి. ఉచితంగానే ఇవ్వాలి.

దేవుని గూర్చి తెలుసుకొనుటకు, తెలియజెప్పుటకు, దేవుని ఔన్నత్యాన్ని తెలియజేయువారికి ధనవంతులు సహయమందిస్తే ఆ సహాయం సద్వినియోగం అవుతుంది. పొందిన వారు దేవునికొరకు వాడాలంటే దేవుని వాక్యాన్ని పటిష్టంగా ధ్యానించాలి. ఆలాగు సహాయమందించువారికి దేవుడెల్లవేళలా సహాయం చేస్తు రక్షిస్తూనే ఉంటాడనుటకు ఎటువంటి సందేహం లేదు. ఆత్మలను రక్షించు శక్తి గల దేవుని వాక్యమును ప్రకటించువారికి సహాయం ముందుగా అందించాలి. తరువాతే తిండి, బట్ట, ఇల్లు, మందిరం, వాహనాలకు సరిపడా ఎదుటివారికి సహాయం చేయాలి. మనం చేయుదానం అపాత్ర దానంగా దేవుని దృష్టిలో ఎంచబడరాదు.

మనం చేయు సహాయం దేవునికై ఉపయోగపడాలి కాని దాని పొందిన వారిని అది ఆస్తికర్తలుగా చేయరాదు.

అపోస్తులుల కార్యంలో వారు దేవుని వాక్యం ప్రకటిస్తే విన్నవారు, నమ్మినవారు వారికున్న చరస్థిరాస్తులను అమ్మి వారికిచ్చినట్లు చూస్తాం. మరి నేటి దినాలలో వాక్యం ప్రకటించువారమని చెప్తున్న వారెందరో ఇతరులిచ్చిన వాటితో ఆస్తివరులవుతున్నారని అనుకుంటున్నారు. అపోస్తులులైతే అక్కడున్నవారికి అక్కరకొలదీ ఇచ్చిరని వ్రాయబడి ఉంది. మరివీరు అలా చేస్తున్నారా? చేయట్లేదెందుకని విశ్వాసుల ప్రశ్న. అందువలననే చాలా మందిలో క్రైస్తవ్యం వెనుకబడుతుందనే అభిప్రాయం బహుకాలంగా నాటుకొని ఉందని తెలుస్తుంది. దేవుని కృప, ఆశీర్వాదాలు పొందు దానం, సహాయం ఏవంటే..... దేవుని వాక్యం శీఘ్రముగా వ్యాపించునట్లు సహకరించడమే. అటువంటి సహాయాలు అందించు వారికెన్నటికీ మొదట మనం చెప్పుకున్న సంకట స్థితి దాపురించదు. లోకంపోకడ ఎరుగని వారు అలా అయ్యారంటే అయ్యో అనిపించకమానదు. బైబిలు కలిగిన క్రైస్తవులలా అయ్యారంటే ఏమని అర్థం చేసుకోవాలి. అలాంటి అపాత్ర దానం చేయువారెవరైనా మనకు తటస్తపడితే వారిదే జాతి, మతం, కులం అని ఆలోచించక వారికున్న సహాయమందించుట అనే మంచి గుణాన్ని బట్టి మనం వారికొరకు ప్రార్థన చేయాలి. తగిన సమయమందు దేవుడు మరలా వారిని ఆశీర్వదించాలని వేడుకోవాలి.

అటువంటి వారికి ప్రభువు కృపతో కూడిన సహాయం దయచేయును గాక! ఆమెన్.

# సిస్టర్ గండి మేరీ గ్రేస్ రక్షణ స్వసాక్ష్యము

**నాపేరు మేరీ గ్రేస్. విశాఖపట్నంలో పాతిన మల్లయ్యపాలెంలో గల బేతెల్ అసెంబ్లీ కాపరియైన బ్రదర్ గండి శామ్యూల్‌జాన్ భార్యను. నా బాల్యము చాలా విచారకరమైనది, నా సొంత తల్లిదండ్రులు ఎవరో తెలియదు. డాక్కాల అన్నమ్మ అనే క్రైస్తవ బోధకురాలు నన్ను పెంచుకున్నారు. ఆమె ఆంధ్రా లూథరన్ సంఘానికి చెందినవారు. ఆమె విధవరాలు. నన్ను ఎంతో ప్రేమతో పెంచారు.**



నేను చిన్నప్పటి నుండి దేవుని యెడల భక్తిగా వున్నాను. ఒకసారి సూర్యకాంతమ్మ అనే భక్తి గల సహోదరి ద్వారా చిన్నపిల్లలకు ప్రభువు కనబడతాడు అని తెలుసుకున్నాను. ఆమె నన్ను ప్రార్థన చేసుకో అని చెప్పింది. అలాగే ప్రార్థన చేసుకున్నాను. ప్రభువును చూశాను. ఎనిమిదవ తరగతి పాసైనాక టీచర్ ట్రైనింగ్ రెండు సంవత్సరాలు చదివాను, బ్రదర్ లాజరస్ బ్రదర్ అరవిందమ్ ద్వారా ప్రార్థన జీవితము నేర్చుకున్నాను. కానీ రక్షణ అనుభవము లేదు. అప్పట్లో నాకు దెయ్యము పడుతుండేది. బ్రదర్ లాజరస్ ప్రార్థన ద్వారా విడిపించారు. తరువాత చిన్నవయసులోనే పెండ్లి అయింది. నా భర్త అయిన శామ్యూల్ జాన్‌కు అప్పుడు రక్షణ అనుభవం లేదు. కొన్ని సంవత్సరాలు లోకానుసారంగా జీవించాము. తరువాత నా భర్తకు ఉద్యోగం వచ్చింది. మాకు ఏమీ తక్కువలేదు గానీ ఏడు సంవత్సరాల వరకు పిల్లలు పుట్టలేదు. ఎంతో దిగులుతో ఉండేదాన్ని. ప్రార్థన చేశాము. తరువాత ఓ దైవజనుడు నా తలమీద చేతులు వేసి ప్రార్థన చేశారు. ఒక మగపిల్లవాడు దేవుని బహుమానంగా పుట్టాడు. చాలా సంతోషించాము. ఆ పిల్లవానికి పేరు పెట్టడానికి కర్మేలు అనే సహవాసానికి వెళ్లాము. అది బ్రదర్ భక్తసింగ్ సహవాసం, కర్నూలు. అక్కడ రక్షణ గూర్చి పాపక్షమాపణ గూర్చి తెలుసుకున్నాము. తరువాత విజయవాడ వచ్చాము. అప్పుడు మాకు ముగ్గురు పిల్లలు. ఒక వేసవి శెలవుల్లో ఊరికి వెళ్తే మా ఇంటిని దొంగలు దోచుకున్నారు. ఆ దుఃఖసమయంలో మేము మా అవిశ్వాసము, అవిధేయత ఒప్పుకొన్నాము. ప్రభువుకి నా హృదయం సమర్పించాను. 1964లో పాపక్షమాపణ పొంది, ముంచబడిన బాప్తిస్మము తీసుకున్నాను. నా హృదయంలో దుఃఖమంతా పోయింది. శాంతం, సమాధానం కలిగాయి. ఆ రీతిగా ప్రభువు ఇచ్చే ఉచిత రక్షణ అనుభవం పొందాను. మీరు కూడా రక్షణ పొందండి. ఇదే రక్షణ దినం! దేవుడు ఈ చిన్న సాక్ష్యాన్ని దీవించును గాక! ఆమెన్!!

*వీరు మా పాస్టర్ భార్య అయిననూ నాకు ప్రభువిచ్చిన తల్లని చెప్పుకొనుటలో ఆనందిస్తుంటాను.*

*- ఎడిటర్*

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్త్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-8

- ఎడిటర్

విశ్వవ్యాప్తంగా అనేకులను తనకు సాక్షులుగా ఉన్నత స్థితిలో నుంచిన

విశాఖలో ఉన్న

# సెయింట్ ఆంథోనీ

ఉన్నత పాఠశాల


క్రీ॥శ॥1970-85లలో ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్‌గానున్న

## ఫాదర్ కె.జోజిబాబు సేవలు ఎంతో శ్లాఘనీయం!!

### మరచిపోలేని పూర్వ విద్యార్థులు-మరువరాని ఆ దినాలు

**క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం:**

విశాఖలో గల మిషనరీ స్కూళ్ళలో సెయింట్ ఆంథోనీ హైస్కూలుది ఒక ప్రత్యేకస్థానం, ఎందరో ఉన్నత విద్యా వేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపార వేత్తలను ప్రపంచానికి కానుకగా ఇచ్చిందీ స్కూలు. విశాఖలో సెయింట్‌ఆంథోని పూర్వ విద్యార్థులు ఇద్దరు కలుసుకుంటే వారి స్కూలు జీవితాన్ని ఎంతో ఆప్యాయంగా పంచుకుంటూ చెప్పలేనంత ఆనందం అనుభవిస్తూవుంటారు. ఆనాటి దినాలలో విద్యార్థులయందు భయభక్తులు ఉన్నట్లు తర్ఫీదు నిచ్చిన స్కూళ్ళలో సెయింట్ ఆంథోనీదే అగ్రస్థానం అని ఎందరో ఇప్పటికి సాక్ష్యం ఇస్తుంటారు. ఆనాటి విద్యార్థులలో ఎందరో నేడు నవసమాజంలో అత్యున్నత స్థితిలో ఉన్నారు. చుట్టూ ప్రహరి గోడను కలిగి అతి విశాల స్థలంలో విశాఖ నగర నడి బొడ్డున ఉండుట ఈ స్కూలు ప్రత్యేకత. విశాలమైన క్రీడా మైదానం పచ్చద నానికి చల్లదనానికి ప్రతీకగా చెట్లు, ఆధ్యాత్మికతను వెదజల్లే విధంగా, ఘనంగా నిర్మించబడిన చర్చి (1974లో) అదనపు ఆకర్షణ. ఆనాటి మిషనరీలు ప్రభువైన యేసుక్రీస్తు మాటను గౌరవించుటచే ఇటువంటి విద్యాలయాలను అనేకం నిర్మించినట్లు మనం తలంచవచ్చును. ఆనాటి ఆ విద్యాలయాలే ఈనాటి దేశ అభ్యున్నతకి కారణమని తెలియనిదెవ్వరికి. దేశ వ్యాప్తంగా ఇటువంటి విద్యాలయాలను నిర్మించి నేటికిని సమర్థవంతంగా నడుపు చున్న ఆమిషనరీల సేవను ఎవరు మరిచిపోగలరు, ఎలా మరిచి పోగలరు. కొన్ని మిషనరీల భూములు అన్యాక్రాంతమై అనేక తగువులకు ఆలవాలమవుతున్నాయని మనకు తెలుసు. సెయింట్ ఆంథోని తరహా కట్టబడిన ప్రతీ స్కూలు ఆనాటి నుండి నేటి వరకు భద్రంగా ఉండి ఎందరికో ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. వారి పరిపాలన దక్షతకు దీటురాయి అది అని చెప్పకనే చెబుతాయి. (వచ్చే సంచికలో..)



సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాల ముఖద్వారం



ప్రధానోపాధ్యాయుల కార్యాలయం మరియు విద్యార్థుల ప్రార్థనాస్థలం



జగమంతా శిష్యులను కలిగిన ఫాదర్ జోజిబాబు వివరాలు వచ్చే సంచికల్లో...


✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

## విదేశీయులు బోధకులుగా వచ్చు...

# క్రైస్తవ మహాసభలకు ఆటంకమా!

విదేశీబోధకులను నిరోధించుటెంతవరకు న్యాయం... ఒక సమీక్ష

ఈమధ్య తరచుగా వార్తల్లో కనబడేది విదేశీబోధకులు పాల్గొన్న క్రైస్తవ సభలను జరుగకుండా నిలువరిస్తున్నారని. ఇదెంతవరకూ న్యాయం అనే ప్రశ్నను లేవనెత్తితే క్రైస్తవులే బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించుట వలననే ఆలాగున జరుగుటకు అవకాశమిస్తున్నారని ప్రస్ఫుటంగా కనబడ్తుంది. మన దేశానికి రాజ్యాంగం అనేది ఒకటుందని ముందు మనం గుర్తుంచుకొని రాజ్యాంగం ఇటువంటి వాటి విషయంలో ఏం చెబుతుందని తెలుసుకోవాలి. దాని ప్రకారం ఏర్పాటు చేయు ఎటువంటి సభలనైనా ఎవరును అంతరాయ పర్చలేరు. అట్టి అనుమతులు పొందుటకు కొంత సమయం పట్టవచ్చు నిరీక్షించాలి. నిరీక్షణ మనకు అలవాటే కదా. క్రైస్తవ విశ్వాస జీవితమే ఒక నిరీక్షణ. ఒక ప్రాంతంలో జరుగు సభను ఆటంకపరిచారని తెలునుకున్న క్రైస్తవ నాయకులు వెంటనే సమావేశమవ్వాలి. అలా సమావేశమై దానిపై చర్చించాలంటే ముందుగా వారిలో ఉండవలసింది ఐక్యత. ఆ సమావేశంలో ఆటంకపరచుటకు కారణమైన అంశాలను చర్చించి సరిచేసుకుని తదుపరి సభలు నిర్వహించాలి. దేశ కాలమాన పరిస్థితులను బేరీజు వేసుకోవాల్సిన అవసరం ప్రతి పౌరునికి ఉంటుంది. ఒకచోట అంతరాయం కలిగిందని తెలిసినను తమకు ఆ విధంగా జరగదులేయని ఇంకొక ప్రాంతంలోను సభలు జరిపి ఆటంకపరచబడి భంగపడుట క్రైస్తవసభలకే చెల్లిందేమోననే ధోరణి ఆంధ్రా అంతటా వినబడుతుంది. ఇటువంటివి క్రీస్తు సువార్తకు కలుగజేయు మేలు ఉండక పోగా కీడు చేయు అవకాశమెక్కువని సులువుగా గ్రహించవచ్చును. మీడియాలో వాటిపై వివరీత ప్రచారం జరుగుట వల్ల అందరకును తెలిసి ఇతర ప్రాంతాలలో జరుగు సభలను అడ్డుకొనుటకు ఆటంకపరచువారికి మరెక్కువ అవకాశం ఇచ్చినట్లవుతుంది. ప్రభుత్వ పద్ధతులలో మీటింగులకు పర్మిషన్లు తెచ్చుటకు ఒకింత ఆలస్యమైనా సభలు అత్యద్భుతంగా, ఘనంగా జరుపుకోవచ్చు. (సశేషం)



పాస్టర్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో విశాఖలో విదేశీ బోధకులున్ననూ ఆశ్చర్యకరంగా జరిగిన సెమినార్



డా॥లూక్ ఆధ్వర్యంలో విశాఖలో విదేశీ బోధకులున్నను ఆశ్చర్యకరరీతిలో జరిగిన బహిరంగ సభ

మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

మీ మాట- మా మాట

'పాఠకులపేజీ' కోసం మీ ఉత్తరాలకై వేచి యున్నాం.

'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి!
చందాదారులై ప్రోత్సహించండి !!
ప్రకటనలిచ్చి సహకరించండి!

ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588

RNI APTEL/2006/17980



# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ &వారు స్థాపించిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (యుపిఎఫ్)ను గూర్చి కొంత వారిమాటలలో... ఇతరుల ఆలోచనల్లో...

## యుపిఎఫ్ వారి పరిచర్యలు

'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం

- ☆ క్రీస్తు సేవకులను సంపూర్ణంగా బలపరుచుట ఆధ్యాత్మికంగా, భౌతికంగా.
- ☆ మెరిట్ విద్యార్థులకు ఎన్నో విధాలుగా సహకరించుట.
- ☆ వైద్యపరంగా అనూహ్యమైన విధంగా సహకరించుట.
- ☆ సేవకుల పిల్లల ఉజ్వలభవిష్యత్తుకై ఆధ్యాత్మిక విద్యార్హత అందించుట.
- ☆ ప్రార్థనాలయాలు నిర్మించుట.
- ☆ ప్రతీ సంవత్సరం వారు నిర్మించిన ప్రార్థనాలయాల వద్ద మూడు రోజులు సభలు నిర్వహించుట.
- ☆ సువార్త బహిరంగ సభలు పెద్ద ఎత్తున నిర్వహించుట.
- ☆ ఆపన్నులను ఆదుకొని దైవోక్తులతో సేదతీర్చుట.
- ☆ సేవలో నిష్పక్షపాత నిర్ణయాలను తక్షణం తీసుకొని అమలుపరుచుట.
- ☆ సేవాతత్పరతలో సమయాభావాన్ని సంపూర్ణంగా పాటించుట.
- ☆ తప్పు చేయనివారెవరు అంటూ ప్రేమిస్తూ వారిని మార్చుటకే అధిక ప్రాధాన్యత ఇచ్చుట.
- ☆ యుపిఎఫ్ సహవాసమంతటితో కూడి ప్రార్థించుట.



పైనున్న పన్నెండు విషయాలందును ఆసక్తి కనుబర్చుతూ నెరవేర్చుట కేవలం యుపిఎఫ్ వారికే చెల్లుననే సంగతి ఇప్పటికే క్రైస్తవలోకంలో అధికశాతం వారికి తెలుసు. వారును యుపిఎఫ్ వారిచే జరుగుచున్న దేవుని కార్యాలయాలందు ఆశక్తి కనబురుస్తూ పాలివారగుటకు ఇష్టపడుతుంటారు. అలా పాలివారుగా వుండుటకు ఇష్టపడువారిసంఖ్య దినదిన అభివృద్ధి చెందుతుందనుట అతిశయోక్తి కాదు. ఆంధ్ర అంతటినుండియే కాక బెంగుళూరు, కటక్, ఖరగ్‌పూర్, కలకత్తా ప్రాంతాలనుండియే యుపిఎఫ్‌ను ప్రేమించి పాలిభాగస్తులు అగుటకు ఇష్టపడువారు అనేకులు ఉన్నారని తెలుస్తుంది. ఇంతగా యుపిఎఫ్ ఆదరణ పొందుటకు కారణమేమై ఉంటుందా అని ఆలోచిస్తే దాన్ని ప్రభువునందు భయభక్తులతో నడుపు బిషప్ కె. జాన్‌పీటర్ మరియు వారి కుటుంబమని సుళువుగానే తెలుస్తుంది. ఆ కుటుంబంతో సహవాసం సన్నిహితం గలవారైతే వారిని గూర్చి సాక్ష్యమిస్తూ... దేవుని ప్రేమను కుటుంబంలోనున్న వారందరును కలిగివుండి, వాక్యమందు కుటుంబం అంతా ఆనందించుటయే ఆ కుటుంబానికి ఆశీర్వాదమని




చెప్తారు. దేవుని యందలి భయభక్తులు వారి కుటుంబం అంతా స్పష్టంగా కనిపిస్తుందని చెప్తారు. దేవుని కృప ఆ కుటుంబం సంపూర్ణంగా పొందుటకు అదే కారణంగా మాకు అన్పిస్తుందని వారు సాక్ష్యమిస్తుంటారు. ఆ కుటుంబం వలను బలపడినవారు అందరూ దివారాత్రములు వారి యోగక్షమాలకై ప్రార్థించుటయే వారి విజయానికి కారణంగా గుర్తించాలని చెప్తుంటారు. కుటుంబం అంతా దైవ చిత్త ప్రకారం జీవిస్తే ఆశీర్వదింపబడని కుటుంబం వుంటుందా లోకంలో, ఉండదు ప్రియులారా. తన దగ్గరకు వచ్చు వారందరిని ప్రేమించి స్వస్థపరిచి, అక్కరులు తీర్చు గుణం ప్రభువైన యేసుక్రీస్తులో మనకు పుష్కలంగా కనబరుతుంది. బైబిలునందు నిత్యం చదువుతుంటాం. మనం అలా చేస్తున్నామా? చెయ్యుటకు కనీసం ఇష్టపడుతున్నామా? ఆలోచించండి? మానవులంకాబట్టే ప్రభువులా మనం చెయ్యలేమని చెప్పి తప్పించుకోవచ్చును కాని ప్రభువు ఆయనకంటే మరెక్కువ కార్యాలు మనం చేస్తామని చెప్పారు. అందువల్ల మనం అలా చెప్పి తప్పిచుకోలేము. కాబట్టి మన బ్రతుకు కాలంలో కూడా ప్రభువు చేసిన కార్యాలు కొంత కొంతైనా చేస్తూ సంపూర్ణంగా చెయ్యుటకై ఇష్టపడదాం. అందుకు మాదిరిగానే సాక్ష్యంగా దేవుడు అక్కడక్కడ బిషప్ డా॥కె.జాన్‌పీటర్ కుటుంబాల వంటి వాటిని లేపుతున్నాడని గ్రహించుకోవాలి. వారి కొరకు ప్రార్థించాలేగాని మత్సర పడరాదు. మత్సరం ఎముకులకు కుళ్ళు అని దేవుని వాక్యం చెబుతుంది. ఆవిధంగానే వారియొద్ద ప్రభువు కృపనుబట్టి లబ్ధిపొందిన వారును బలపడితే ప్రభువుకు మహిమని గుర్తుంచుకోవాలి. నిరంతరం ఆ కుటుంబాన్ని గూర్చి ప్రార్థించాలి. క్రైస్తవ కుటుంబాలు ఎలాగుండాలో బైబిలునందు స్పష్టంగా చెప్పబడి యుంది. బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారి సేవలు మరింత విస్తరించాలని వారు మరి బలంగా ప్రభువును మహిమ పరుచటలో ఎదగాలని మనమూ దేవుని ప్రార్థింపబద్ధులమై యున్నామని ఎరుగుదాం. అటువంటి కుటుంబాలు మరెన్నో దేవుడు ఈ అంత్యకాలం అందు లేవనెత్తాలని వేడుకుందాం! ఆమెన్.




జూలై27న ప్రతిష్టితమైన యేసుక్రీస్తు ప్రార్థనామందిరం సంఘకాపరి ఎ.జాన్‌భూషణం



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20